కవితా కుసుమాలు



సంపాదకురాలు

చక్రహరి రమణ

M.A-Telugu,TS-SET,TPT

కవితా కుసుమాలు

(10వ తరగతి విద్యార్థులు 2012-13)

విరబూసిన వికాస విరులు

సంపాదకురాలు

చక్రహరి రమణ

M.A-Telugu,TS-SET,TPT

Title of Book:
Kavitha Kusumaalu
Name of the Editor:
Chakrahari Ramana

Publisher:
KV Raghavacharya Smaraka Sahithya Peetam,
Government Degree College,Siddipet(A),
Town&Dist.Siddipet.Telangana,India.
Pincode:502103
Editor's Name & Address
Chakrahari Ramana
H.No.6-4-164
Ram Nagar,Barah Imam,Siddipet,
Town&Dist.Siddipet.Telangana,India.
Pincode:502103
Cell :9247226292
Book Designer:
Parumala Bharath,Lecturer in MA Telugu
KV Raghavacharya Smaraka Sahithya Peetam,
Government Degree College,Siddipet(A),
Town&Dist.Siddipet.Telangana,India
Cell :9177257592

గమనిక: ఈ పుస్తకంలో ఏదైనా అక్షరదోషాలు దొర్లి ఉంటే తెలుపగలరు.
తదుపరి ముద్రణలో సవరించగలము.

తొలిపలుకు

నమస్కారములు!

ఆత్మ విశ్వాసం మనకు గొప్ప సహాయకారి. అది పెంపొందించబడితే మనకున్న దుఃఖాలు దుర్గతలు చాలా వరకు సమసిపోయి మానవాళి జీవితాలలో అత్యధిక స్ఫూర్తిదాయకమైన శక్తిగా పరిణమించబడుతుంది. అలాగే విద్యార్థిలో ఏకాగ్రత పెంపొందించే కొద్దీ ఎక్కువ విజ్ఞానాన్ని ఆర్జించవచ్చు. ఏకాగ్రతే జ్ఞాన సముపార్జనకు ఏకైక మార్గం అన్న వివేకానందుని మాటలు నిజము చేయుటకు గాను, విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని, ఏకాగ్రతను పెంపొందించుటకు గాను, ప్రతి విద్యార్థి ప్రతి రంగంలో రాణించగలరని మా నమ్మకం.

మొలకలుగా ఉన్న విద్యార్థులు మనకు నచ్చిన భంగిమల్లో మార్చుకోవచ్చు అనడానికి నిదర్శనంగా నా విద్యార్థులను కవితా హృదయంతో గమనించి, వారిలో దాగిన భావాలను కవితలుగా చెక్కే శిల్పులను తయారు చేయాలన్న ఈ చిన్న ప్రయత్నంలో కృతకృత్యురాల నయినానని భావిస్తున్నాను.

ఈ పుస్తకంలో విద్యార్థికి నచ్చిన అంశాన్ని ఎన్నుకొని వారి వారి మనోభావాలకు అనుగుణంగా ఈ కవితలను వ్యక్తపరచారు.

చక్రహరి రమణ
M.A., TPT, TS-SET

సుమాంశం

భాష అనేది మనిషికి దేవుడిచ్చిన ఏకైక ఆయుధం. దీనితోనే మిగతా జీవ ప్రపంచం మీద, ప్రకృతి మీద అధికారం సాధించాడు మానవుడు. భాషలోని అత్యున్నత స్థితిని చూపించేది కవిత్వం. పాఠశాల విద్యార్థి దశలోనే ఉన్న ఈ పసివాళ్ళు. తమ భావాలని కవిత్వం ద్వారా వ్యక్తపరచడం చాలా ముదావహం. వారిని ఈ పనికి ఉద్యుక్తులని చేసి వారిలోని కవితాదృష్టిని, శక్తిని బయటకు తెచ్చిన శ్రీమతి రమణ ఉత్సాహం అభినందనీయం. ఈ విద్యార్థులు ఇంకా ఎదగాలని ఆశిస్తూ ఆశీర్వదిస్తూ ...

కనకదుర్గ
Principal
OU, English Professor (Retd.)

ప్రస్తావన

అనాలోచితంగా చేసే కార్యాలు ప్రమాదానికి హేతువులు, ఆలోచించి చేసే కార్యాలు ప్రమోదానికి హేతువులు అన్నట్లుగా మా వికాస్ హైస్కూల్ విద్యార్థులు విద్యలోను, వికాసంలోను, ఆటల్లోను, పాటల్లోను మరియు విజ్ఞాన పోటీల్లోను ప్రతి ఒక్కరిని ఆలోచింపచేసే విధంగా రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను, మండల స్థాయిలోను నిలుస్తున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాము.

అదే విధంగా మా వికాస విద్యార్థులు ప్రతి రంగంలో రాణిస్తున్నారు అనడానికి నిదర్శనంగా ఈ కవితా సంపుటిని ఉదాహరణ తీసుకోవచ్చును.

ఇంతే కాకుండా ఇలాంటి అనేక ఉత్సాహాభరితమైన కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఇక ముందు పాల్గొని మా విద్యాలయానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి వారి భవిష్యత్తును పూలబాటగా మార్చుకుంటారని ఆశిస్తున్నాము.

డా. పి. భాస్కర్ రావు
సిహెచ్. దేవేందర్ రెడ్డి
వి. సురేందర్ రెడ్డి

ప్రశంస

ఈ యాంత్రిక యుగంలో పసిమొగ్గల్లాంటి విద్యార్థుల మనో చైతన్యాన్ని, అంతరిస్తున్న భావ జాలాన్ని వెలికి తీసే మీ ప్రయత్నం అమోఘం, అద్వితీయం.

ఓ ! "రమణీ"య రాగాను బంధములతో నీదు సౌకుమార్య భావ సంపదలతో విరబూసెను వికాస విరుల తోట ! వర్థిల్లును నీ కీర్తి ప్రతి నోట నోట !!

భావ సంపద జనుల (విద్యార్థినీ విద్యార్థుల) హృదయాంతరంగాల్లో మ్రగ్గకుండా వారి మనోః ఫలకాన్ని తీర్చిదిద్దితివి నీవు పుస్తకంగా.

మిమ్ముగన్న ఆ 'శంకరాక్షర భారతి'కి వందనములు.......

శ్రేయోభిలాషి

కూలీ

ఏ జన్మలో ఏ పాపం చేశావో
పుట్టించ్చాడు బ్రహ్మ కూలి బ్రతుకుగా నిన్ను
బ్రతుకు భారాన్ని బండిలో మోస్తూ
బయలు దేరుతావు కూలీ పనికి
నెత్తిన రాళ్ళెట్టుకొని పైకెక్కుతు ఉంటే
ఎక్కలేనంటున్నాయి నీ పాదాల పాపలు
ఆకలితో అలమటించే వేళ
అయ్యో ! అని ఆదరించే వారు కరువయ్యారు.
నీ వడి వడి అడుగుల తీరును చూస్తూ
బాపు గీసిన బొమ్మయా అనే తలంపు !
కడుపు నింపుకోని నువు
నీ బిడ్డ కడుపు నింపుతు వుంటే
వెయ్యి కిరణాలు విరజిమ్ముతాయి నీ కళ్ళకాంతుల్లో
నీ పసిపాప బోసినవ్వులను చూసి
సముద్రపు నురగనుకొంటావు
పాలమీగడనుకొని మురిసిపోతావు దీనవదనంతో
రోజంతా నువు పడిన శ్రమ
పటాపంచలవుతుంది. ఆ నవ్వు చూసి.

చక్రహరి రమణ
M.A., TPT, TS-SET

మనిషి మనసుపై ప్రశ్న

ఏమిటి నీ జీవితం
ఎవరికిది అంకితం
భుక్తి కొరకు ముక్తి కొరకు ఎవరిని యాచించకుండ
కష్టమైన నష్టమైన కడుపులోన దాచుకొంటు
ఈ ఆగిపోని కాలంలో సాగిపోతు వున్నావు
...ఏమిటి నీ జీవితం ఎవరికిది అంకితం.

ఆశయాలు ఎన్నున్నా ఆశలు వదిలేసుకొని
నమ్ముకున్న వారి కొరకు నానా తిప్పలుబడుతూ
ఈ ఆగిపోని కాలంలో సాగిపోతు వున్నావు
...ఏమిటి నీ జీవితం ఎవరికిది అంకితం.

ప్రతినిత్యం ప్రతి ఉదయం దైవాన్ని స్మరిస్తూ
నమ్ముకున్న బాట ఏదో మంచి చూడర అంటే
నీ గ్రహచారం బాగలేదు నేనేం చేసేదంటావ్
గ్రహచారం బాగుంటే నువ్వేం చేసేదంటూ
నా మనసు వేసె ప్రశ్నలను ఆపలేకపోతున్నా
...ఏమిటి నీ జీవితం ఎవరికిది అంకితం.

టి. అనంత్ కుమార్
M.A. (San)

అమ్మ

ఎన్నో జన్మల ఋణబంధాలను తెంచుకుని
అవని యందు అవతరించేమనిషి మ అమృతమూర్తి
అమ్మ.

అజ్ఞానులకు జ్ఞాన సంపదను ఆవిర్భవించే
అమ్మలగన్న అమ్మను పుట్టించిందే జగన్మాత అమ్మ
అమ్మ జన్మ అపురూపము అమ్మకీర్తి ఘనకీర్తి
జగజగాన వాక్మాతగా మధుర పలుకు లాలికించే ఈ
అమ్మ

అమ్మగ అమ్మాయిగా అక్కగ ఆలిగ ఆడపడుచుగా
ఈ లోకాన వివిధ రూపాల ఆదిశక్తి పరాశక్తి ఈ అమ్మ
అమ్మలోని అంతరాత్మను అందుకున్న వాడు అధిరథుడు
అమ్మలోని మాధుర్యాన్ని పొందని వాడు అభాగ్యుడు.

జి.బి. చారి
Drawing TTC, HPT

మాతృ భాష

మంచిని పెంచును మా మాతృభాష
మమతను పంచును మా మాతృభాష
జీవన గమనమును నేర్పును మా మాతృభాష
వెలుగు జిలుగులు తెలుగు మా మాతృభాష

విస్మరించకు స్వచ్ఛమైన మన మాతృభాష
మాతృమూర్తిగా భావించు మన మాతృభాష
పరభాషల కన్న మిన్నది మన మాతృభాష
దేశ దేశాలలో పెంచు మన మాతృభాష
కన్నతల్లిలా ఆదరించు మన మాతృభాషను
కంటిపాపలా రక్షించు మన మాతృభాషను
తేనెకన్న మధురమైనది మన మాతృభాష
తనువునే పులకించె మన తెలుగు భాష.

కె. మంజుల
M.A., B.Ed.

మధురం... మధురం

తేనె టీగకు పూవే మధురం
లేగదూడకు అమ్మ పాలే మధురం
చెరుకు గడలో తీపే మధురం
గంటసాల పాటే మధురం
కోకిలమ్మకు లేత చిగురే మధురం
పిల్ల పక్షికి తల్లి గూడే మధురం
సంసారానికి భార్యాభర్తల ప్రేమే మధురం
రామదాసుకు రామ భక్తే మధురం
నీ నోటి వెంట నా కవితే మధురం.

జి. మాధురి
M.Com., B.Ed.

స్నేహం

నదిలో కదిలిన అల
నా ఎదలో వెలిగిన కల
విరిసిన పువ్వుల వల
వర్షించిన పువ్వుల జల్లు

ఎం. మధు
UGT, PEP

నా జన్మ

మంద బుద్ధినై మాతృ గర్భమున
చెందిన దుఃఖము చెప్పగ రాదుర
అందించితివట ఆహారము
మంగళధర నిన్ను మరచిన నా జన్మ
ఈ భువిలో ఎందుకు జీవింతురా !

విరాల సుధ
M.B.A.

జీవితం

జీవితమంటేనే కష్ట సుఖాల కలయిక
ఒడిదుడుగుల ఒరవడియే జీవితం
స్వచ్ఛంగా ఆలోచిస్తే స్వేచ్ఛయే జీవితం
ముందే పరీక్ష తరువాత సంసిద్ధతయే జీవితం
కష్టమని తలవబోకు జీవితాన్ని
కష్టాన్ని సైతం ఇష్టంగా స్వీకరించు
అవుతాడు మనిషి మహా ఋషి

డి. ప్రవీణ్ రెడ్డి
M.Sc., B.Ed.

హిందీ

ఆహ్లాదకరమైన అందరి భాష
పేరొందిన జాతీయ భాష
భక్త కబీరు నాదన్న భాష
తుకారాం భక్తిగొన్న భాష
మేలైన భాష ఇది హిందీ భాష

రాజు,
M.A., HPT

అమ్మ

సృష్టికి మూలం అమ్మ
ఇచ్చింది నాకు ఈ జన్మ
ఏడిస్తే తుడిచింది నాకంటి చెమ్మ
నా ఆటకు తానయ్యింది ఓ బొమ్మ
తీయటి కథలు చెప్పే వెన్నెలమ్మ
నా బొజ్జ నింపే అన్నపూర్ణమ్మ
వూపింది నాపై పూలకొమ్మ
చిరునవ్వుతో చూపింది జాబిలమ్మ
తాను జోలపాడితే సాటిరాదు కోకిలమ్మ
అందుకే నే పలికిన మొదటి మాట అమ్మ.

బి. స్వర్ణలత
B.A., HPT

మ్యాథ్స్

ఆలోచింపచేసే మ్యాథ్స్ అంటే నాకిష్టం
మ్యాథ్లోనే ఉన్నది పరమానందం
అది అర్థం అయితే ఇష్టం కాకుంటే కష్టం
మార్నింగ్ లేవగానే కావాలి మనకు 'టీ'
టీలో కలిపేది టీపొడి, చెక్కరలు
సమంగా కలుపుతేనే కదా ! రుచికరం
ఉదయం తాగే టీ తోనే తెలుస్తుంది కూడికలని
కావాలి నిరంతరం లెక్కలు లెక్కలె ఎక్కాలు
అందుకే మ్యాథ్స్ అంటే ఇష్టం
మ్యాథ్స్ అంటే ఇష్టం.

జి. కమలాకర్ చారి
B.Sc., B.Ed.

అమ్మ

ప్రకృతి ఒడిలో విరబూసిన చిరుజల్లు అమ్మ
ఇంత అద్భుతమైన మాతృమూర్తినిచ్చిన ఓ బ్రహ్మ
అమ్మ లేని ఈ హరివిల్లు శూన్యం
అమ్మను పొందిన ఈ అవని ధన్యం.

భావన
B.A., B.Ed.

ప్రకృతి

కోకిల కిష్టం వేసవికాలం
నెమలి కిష్టం వర్షాకాలం
వెన్నల కిష్టం శీతాకాలం
పుడమి కిష్టం పచ్చదనం
తామర కిష్టం సూర్యుని తేజం
కలువల కిష్టం చందమామ
తుమ్మెద కిష్టం పూమకరందం
పక్షుల కిష్టం స్వేచ్ఛగా ఎగరడం
వీటినే అంటారు ప్రకృతి అందం
ప్రకృతి అంటేనే నాకెంతో ఇష్టం.

కె.ఉమ
M.A. (Eco)

మిత్రుడు

ఆదరించే బంధువుల కన్నా
అభిమానించే భార్యకన్నా
ఆప్యాయతను చూపే అన్నా,అక్క కన్నా
ప్రేమను పంచే బంధువు కన్నా
ప్రాణమిచ్చే మిత్రుడు మిన్న.

బి. మహేంద్రాచారి
M.A. B.Ed.

తెలుగు భాష

నాకు తెలుసు ఒక తెలుగు భాష
తెలుగు భాషను నేర్పాలన్నది నా ఆశ
విదేశాలకు తెలియజేయాలన్నది నా చిన్న ఆశ
అందరితో తెలుగు మాట్లాడియ్యాలని నా ప్రయాస
కాని ప్రతిదానిలో అడ్డు వస్తుంది ఈ పరాయి భాష
దీనిని అరికట్టేదాక మరవకండి ఈ తెలుగు భాష

వేణు
PET

నా బడి

పచ్చని ప్రకృతి నిండి నా బడి
మల్లెల తెల్లదనంతో నా బడి
వెన్నెల చల్లదనంలో నా బడి
కోయిల కుహూ గానాలుగా నా బడి
గురువుల గుడిగంటలతో నా బడి
విజ్ఞాన సెలయేళ్ళుగా నా బడి
నెమళ్ళ పరవళ్ళతో నా బడి
మరిచిపోని మందిరమిది నా బడి

చక్రహరి రమణ
M.A. TPT,TS-SET

సోదరా

మామిడిలోని మాధుర్యం
సీతాకోక చిలుక స్వేచ్ఛదనం
చేమంతిలోని మెత్తదనం
పూబంతిలోని ముద్దముఖం
తేనెటీగ లాంటి కాఠిన్యం
మల్లెపూవు లాంటి ముందుతనం
క్షణ భంగురం నీ ఆవేశం
అందలమెక్కాలనే నీ ఆరాటం
ఇన్ని కలబోసిన నా సోదరా నీకు జోహార్లు !!

ఎం.హెచ్. జ్యోతి
M.A. B.Ed. (Eng.)

మిత్రమా

దుఃఖంలో ఓదార్చి
కష్టంలో ఆదుకుని
సుఖాన్ని పంచుకొని
బాధలో ధైర్యానిచ్చి
నా వెంట ఉండే మిత్రమా
నీకు ధన్యవాదాలు !

ఆర్. నేహా

స్నేహం

వెన్నెల కన్నా చల్లనిది స్నేహం
జాబిలి కన్నా అందము స్నేహం
అమృతం కన్నా తీయనిది స్నేహం
ఆకాశం కన్నా అనంతం స్నేహం

కె.ప్రత్యూష

అమ్మ

సృష్టికి మూలం బ్రహ్మ
బ్రహ్మ సృష్టించింది అమ్మ
జగతిలో కొనదగినది అమ్మ ప్రేమ
ప్రాణం కన్నా విలువైనది అమ్మ ప్రేమ

జి.ప్రణతి

సత్యం

సంపద సమసిపోతుంది
అందం అదృశ్యమవుతుంది
జీవితం మాయమవుతుంది
పేరు ప్రఖ్యాతులు అంతరిస్తాయి
చివరి వరకు నిలిచేది సత్యం ఒక్కటే

ఎం. నిఖిత

ఆదర్శం

సాగర కిరణం నా ఆదర్శం
అలల వలె పడుతుందని కాదు
పడి కూడా లేస్తుంది అదే.

కె. రోషిని

అమ్మ

మా కోసం కష్టపడే అమ్మ
అందలాలెక్కించే అమ్మ
నిరంతరం మా ఆలోచన అమ్మ
నిన్నెన్నడు మరువను అమ్మ.

అక్స

తెలుగు భాష

అమ్మ ప్రేమ మధురం
చెరుకు తీపి మధురం
కమ్మని పాట మధురం
తెలుగు భాష మధురం.

నిర్మల

తల్లి

బాంధవ్యాలలో గొప్పది తల్లి
అఖిల సృష్టిలో తీయనిది తల్లిప్రేమ
ష్టపడుతుంది జన్మ నివ్వడానికి తల్లి
లోకానికి పరిచయం చేసిన నువ్వు
లోకంలో నన్ను వదిలి వెళ్ళిన అమ్మ
నా జన్మంతా ఋణపడతాను నీకు.

పి. మనీష

అమ్మమ్మ

లాలిపాటలతో లాలించింది
జోలపాడుతూ నిద్రపుచ్చింది
గోరుముద్దలు తినిపించింది
చందమామ కథలను వినిపించింది

కె. ఆకాష్

కుటుంబం

ఆప్యాయతతో మా అమ్మ
మమకారంతో మా నాన్న
అల్లరి ఆటలతో మా చెల్లి
ఎక్కాలు లెక్కిస్తూ మా తమ్ముడు
అందానికి ప్రతిరూపం నేను

బి. అనూష

అమ్మ

అపురూపమైన అమ్మ
నవ మాసాలు మోసిపెంచే అమ్మ
చందమామను చూపించే అమ్మ
గోరుముద్దలు తినిపించే అమ్మ
భూమాతలా ఓర్పు వహించే అమ్మ
జీవితాంతం నీడగా నిలిచే అమ్మ.

కె. కార్తీక్ రెడ్డి

అమ్మ

జన్మ నిచ్చింది అమ్మ
చల్లని ఒడిలో లాలించింది అమ్మ
ఆపదలో ఆదుకుంటుంది అమ్మ
ప్రేమకు ప్రతిరూపం అమ్మ.

పి.రమ్య

జననీ

జననీ!
నీ ప్రేమకై వేచియున్న దూడలాగ
నీ ముద్దుకై వేచియున్న పసిపాపలాగ
నీ లాలికై వేచియున్న డోలలాగ
నీ పాటకై వేచియున్న జోలపాటలాగ
నీ కుసుమం.

కె. అనుశ్రీ

స్నేహం

అమ్మా నాన్న లేని అనాధలెందరో
స్నేహితుడు లేని అనాధలుండరు
ఆ స్నేహం మొక్కను
నాలుగు చేతులా పెంచాలి.

జె.శ్రవణ్ కుమార్

బడి

మా బడి అమూల్యమైన ఓ గుడి
పకృతి పచ్చదనంతో కూడిన ఓ బడి
స్నేహితులతో వేస్తుంది చక్కని ఓ ముడి
గురువులతో అందిస్తుంది కమ్మని ఓ ఒరవడి.

సహాన

దీపావళి

అమవాస్య చీకటిలో నీ వెన్నెల వరుస ఈ రోజు
ఇంట్లో వారందరికి హరివిల్లుల రోజు
పల్లెపల్లెనా తళతళలాడే రోజు
ప్రతి మనస్సులో మిళమిళలాడే రోజు
కులమతాలకతీతము ఆ వెలుగుల రోజు
చిన్నారుల లేత మనస్సులో వెలిగే ఆ దీపాలు
వృద్ధులకు సైతం సంతోషం నింపే రోజు ఈ దీపావళి రోజు

ఎ. సంయుక్త

హరివిల్లు

ఆకాశంలో ఆహ్లాదమైన ఆ విల్లు
చూస్తుంటే మనోహరం ఆ విల్లు
ఎక్కుపెట్టలేని ఆ అందాల విల్లు
సప్తరంగులతో కలబోసిన ఆ విల్లు
మనసుకు మరలుగొల్పుతున్న ఆ హరివిల్లు

పి. రుచిత

నిష్కల్మష స్నేహం

అమ్మకు చేసేది నమస్కారం
నాన్న నా మీద చూపేది మమకారం
తమ్ముడు పై చూపేది అనురాగం
ఇతరులకు నేను చేసేది ఉపకారం
గురువు నాకు నేర్పేది సంస్కారం
విద్యను ఆస్వాదించేది కమనీయం
అందరిలో ఉండేది ప్రతీకారం
నా స్నేహితుల వద్ద లేనిది అహంకారం

వి. మేఘన

స్నేహం

అలల ప్రయాణం తీరం వరకు
కలల ప్రయాణం వేకువ వరకు
ప్రేమ ప్రయాణం పెళ్ళి వరకు
సముద్ర ప్రయాణం కాలువ వరకు
కానీ...
స్నేహం ప్రయాణం కడవరకు

అలేఖ్య – సౌమ్య

మన బడి

బుడి బుడి అడుగులను చూస్తోంది మా బడి
మురిసిపోయి తన ఒడిలోకి తీసుకుంటుంది మా బడి
అమ్మ ప్రేమతో అక్షరాలను నేర్పుతుంది మా బడి
చేయిపట్టుకొని ఒక్కో మెట్టు ఎక్కిస్తుంది మా బడి
మనం వేసిన తప్పటడుగులను సరిదిద్దుతుంది మా బడి
మనకు నీతి పాఠాలను భోదించేది మన బడి
మన బడిని వదిలి వెళ్ళాలంటే
నా మనసులోని బాధ సముద్రంలా
మారి కన్నీళ్ళుగా ప్రవహిస్తున్నాయి
చెట్లు ఇన్ని రోజులు మాతో ఆడుకొని
మేమెల్తుంటే వాటి మకరందమనే కన్నీళ్ళు
కారుస్తూ చూస్తున్నాయి
మా స్నేహితుల వదనంలోని నవ్వులు
ఒక్కసారిగా సునామి వచ్చిన
సముద్ర తీరంలా మారిపోయాయి
మా బిడ్డలనుకొని మా పాఠాలు చెప్పిన
ఉపాధ్యాయులు అత్తింటికి పంపిన తల్లి తండ్రిలా
బాధను వ్యక్తపరుస్తున్నారు

బి. సాయి స్ఫూర్తి

దైవం

నాకు జన్మనిచ్చిన అమ్మ మొదటి దైవం
నన్ను వేలు పట్టుకొని నడిపించిన నాన్న రెండవ దైవం
నన్ను మంచి బాటలో నడిపిన గురువు మూడవ దైవం
మనం నమస్కరించే అతిథి నాల్గవ దైవం
ప్రగతి పధంలో నడిపించే నా విద్య దైవాలకే దైవం.

తేజస్వి రెడ్డి. ఎ

నా దైవం

అమ్మ నా మొదటి దైవం
అమ్మతో కూడిన బంధం
విడదీయలేనిది ఆ బంధం
అది జన్మజన్మల సంబంధం వర్ణనాతీతం
అమ్మ చూపించే అప్యాయం
ఆకలి వేస్తే అన్నం పెడుతుంది
ఏడిస్తే ఓదార్చుతుంది
అమ్మది ఒక అపూర్వమైన రూపం
అది దేనితోనైన పోటీపడని రూపం

జి. సాత్విక

తీయని స్నేహం

స్నేహం ఒక మధురం
ఆ పిలుపు సుమధురం
అది నిలుస్తుంది మన తదనంతరం
తప్పక విడిపోతున్నాం కన్నీళ్ళతో మనమందరం
ఆ స్నేహం జీర్ణించుకుపోయింది నా నరనరం
అది మనందరి మనసులో ఉండాలి నిరంతరం

పి.ప్రీతి

అమ్మ

నా కోసం నవమాసాలు మోసిన మా అమ్మ
మమతానురాగాలు పంచిన మా అమ్మ
జీవిత గమ్యాన్ని చూపిన మా అమ్మ
తోడుగా నీడగా ఉండే మా అమ్మ
నీవు లేకపోతే వ్యర్థం ఈ జన్మ

నవ్య

అమ్మ

అణువణువునా ప్రేమానురాగాలు పంచే అమ్మ
నేను కావాలి నీ చేతిలో ఆడే బొమ్మ
నిన్ను అమ్మగా ఇచ్చి నన్ను ధన్యున్ని చేసాడు బ్రహ్మ
నేను పొందాలి నీ కొడుకుగా మరోజన్మ

కె. దిలీప్ రెడ్డి

కుసుమం

అందరిని ఆకర్షించే నీ పరిమళం
అందరి మనసుని దోచే నీ సుమధురం
ముల్లోకాలను మెప్పించే నీ మృధువళం
ఆకాశంలోని తారలా నేత్రానందం
కలిగించే నీ వయ్యారం
స్త్రీ జడలో కదలాడే నీ కమనీయం
పెళ్ళిపందిరిలో అలరాడే నీ రంగులు అందం
చూస్తూ వుండిపోతాను నీ సోయగం.

బి. రోజా

హరివిల్లు

ఆకాశంలో హరివిల్లు
సప్తరంగుల పొదరిల్లు
నేత్రాలకు బొమ్మరిల్లు
ఇంటిపై కురిపించె పూలజల్లు
గుండెలను హత్తుకునే వర్ణాల విల్లు
మనసుని పులకరించే చినుకు జల్లు
నా చిరుజల్లు.

శ్రావ్య. బి

నా స్నేహం

భూమికి వెలుగు సూర్యుని వల్ల
నింగికి కాంతి నక్షత్రాల వల్ల
ప్రకృతికి అందం పుష్పాల వల్ల
చదువులమ్మకు పూర్ణత్వం విద్యార్థి వల్ల
నా మనసుకు హాయి నీ స్నేహం వల్ల
కష్టంలోనైనా సుఖం నీ స్నేహం వల్ల.

జె.పావని

వెన్నెల

చీకటి, చీకటి, చీకటి
ఆకాశమంతా అమావాస్యపు చీకటి
అజ్ఞానాన్ని తలపించే చీకటి
ఆ ఆకాశంలో అక్కడక్కడా తారలు
మిళమిళ మెరిసే తారలు
కోరికల్లాంటి సితారలు
వాటి మధ్యలో ఒక మల్లెలా
పూర్ణుడైన నా వెన్నెల ఆ వెన్నెల
యొక్క వెలుగే ఈ చదువు
అజ్ఞానమనే చీకటిని తొలగించే చదువు
ఎంతో చక్కని భవిష్యత్తును కల్గిస్తుంది ఈ వెలుగు
ఇంత శక్తి గల నా వెన్నెల వెలుగు
ఎన్నటికైనా అద్భుతమైనది.

సాయిశ్రీ

ఋతువు

వసంత ఋతువు చిగురాకులతో
నాలో కొత్త ఆశలను చిగురించింది.
గ్రీష్మం ఋతువు మండుటెండలతో
వేసవి సెలవులతో నన్ను విశ్రాంత పరచి,
ఉపశమనాన్ని కలిగించింది.
హేమంత ఋతువు చల్లని మంచు కురిపిస్తూ,
నా మనస్సుని ఉత్తేజ పరిచింది.
శిశిరం ఋతువు ఎండుటాకులను రాలుస్తూ,
నాలో అహంకారం అనే
ఎండుటాకులను రాల్చింది.
వర్ష ఋతువు అమృతమనే
జ్ఞాన వర్షాన్ని కురిపించింది.
శరదృతువు వెన్నెల కిరణాలతో
మంచి మార్గాన్ని సూచిస్తూ,
ఆ మార్గంలో నన్ను నడిపించింది.

యన్. స్పందన

ఒడి బడి

ఒకరికి ఒకరం అసలే తెలియదు.
బడి అనే కోవెలలో కలుసుకున్నాము మనమంతా
అందమైన ఆ కొద్ది కాలపు క్షణాలు
ఇక అందుకోలేని దూరాలుగా
మనం మాట్లాడుకున్న మాటలు ముద్దుగా
మనం చేసిన అల్లరి చిలిపిగా
మనం ఆడిన ఆటలు సరదాగా
మీరే నా ప్రాణంలో భాగంగా
మీతో ఉన్న సమయం స్వర్గంగా
ఈ క్షణం ఇక్కడే ఆగిపోతే బాగుండన్నట్టుగా
మీరు నాతో ఉంటే ఏదో సాధిస్తానన్నట్టుగా.
కనులు మూస్తే మీరే గురుతుకు వచ్చేట్టుగా
మిమ్మల్ని విడిచిపెట్టి పోతోంటే ఓ నరకంగా
ఓ... నేస్తమా ! ఇపుడే చెబుతున్నా
దైవం సాక్షిగా....
నా ప్రాణం వాయువులో చేరే వరకు
మిమ్మల్నినా గుండెలో దాచుకుంటా !

బి. శరణ్య

చిరకాల స్నేహం

ఈ లోకంలో వర్ణించలేనిది ఏది లేదు
కాని నిన్ను వర్ణించడం నా వశం కాదు.
నా బ్రతుకున పున్నమిలా వచ్చిన జాబిలి నువ్వు
మలచలేని నా కలలను చెక్కిన శిల్పివి నువ్వు
ఆవిరైపోయిన నా కనుల కొలనులో
పూచిన తామర నువ్వు
జీవిత పయనంలో నన్ను గెలిపించిన
ఓటమి నువ్వు
కనుమరుగవుతున్న ఈ దేహాన్ని
కరుణించిన దైవము నువ్వు
నీడ లేని నాకు తోడుగా నిలిచిన ప్రేమ నువ్వు
కాలం పంజరంలో బంధినైనా నాతో
నిలిచిన స్వేచ్ఛ నువ్వు
కలం ఎరుగని నా కరువున
ఒలికిన కవిత నువ్వు

మణిదీపిక

నేను

నేను నేనుగా లేని నేను నీ కోసమే
ఎదురు చూస్తున్న నేస్తమా !
నువ్వు నేనైన నేను నువ్వు లేని
ఈ లోకాన్ని చూడలేకపోతున్నాను.
నువ్వు లేని నేను నేను కాదు
నువ్వు వస్తావని ఆశతో ఎదురు చూస్తున్న నేను.

ఎం. చిన్మయిశర్మ

మంచి చెడు

అలలు లేనిదే సముద్రం లేదు
ఆలోచన లేనిదే మనస్సు లేదు.
మంచి సంద్రం ముత్యాలనిస్తుంది.
చెడు సంద్రం సునామి తెస్తుంది.
మంచి ఆలోచన మనుషుల్ని చేస్తుంది.
చెడు ఆలోచన చీడపురుగుల్ని చేస్తుంది
సంద్రానికి తీరం లేదు
ఆలోచనలకు అంతం లేదు.

ఎ. మాధురి

స్నేహం

స్నేహానికి అర్థం తెలియాలంటే
అనుభవించితే కాని తెలియదు.
పుట్టడం ఒంటరిగా పుడుతాం
చావడం ఒంటరిగా చస్తాం కాని ... !
మన జీవితంలో తోడుండేవారే స్నేహితులు
నా ప్రాణమైన నేస్తమా !
నా నుండి నిన్ను ఎవరు వీడదీయలేరు
అన్న నా ధైర్యం
ఈ క్షణంతో ఆగిపోతుంది అని తెలిస్తే
నా హృదయం బ్రద్దలైపోతుంది నేస్తమా ... !

వి. అఖిల

నా స్నేహం

అమ్మ అంటే అనురాగం
నాన్న అంటే ఆప్యాయం
గురువు అంటే గౌరవం
స్నేహితులంటే ప్రాణం
వీడలేని బంధం నా స్నేహం

నిఖిత. వి

లక్ష్య సాధన

పుట్టగానే అమ్మ అని
పెరుగుతూనే నాన్న అని
మంచిబాటలో స్నేహం అని
జ్ఞాన వెలుగులో గురువు అని
బాధ్యతలో కుటుంబం అని
ఈ అశాశ్వత జీవితంలో
సాధించాలి ఏదో ఒకటి.

ఓ. మౌనిక

జీవితం

జీవితం అన్న మూడక్షరాల పదం
ఈ పదంలోనే అయిపోతుంది మన నూరేళ్ళ కాలం
ఈ కాలంలోనే గడుస్తాయి - సుఖ దుఃఖాలు
సుఖ దుఃఖాలలో అనిపిస్తుంది- కాలం పెరగాలని
ఏదో సాధించాలని ఎంతో ఉన్నత స్థితిలో ఉండాలని
ఈ ప్రయాణంలో గమ్యం చేరే ప్రయత్నమే జీవితం.

జె.వైష్ణవి

నీది నాదె

అంగడిలో దొరకనిది అమ్మ ఒక్కటే
అందరికీ ఇలేలుపు అమ్మ ఒక్కటే
అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది ?
అమ్మ అనురాగం ఇక నుంచి నీదినాదె.

ఎం. ఆకాంక్ష

తమ్ముడు

నా ...
ఆనందంలో అమ్మలా
బాధలో నీ బాధగా
కష్ట సుఖాల్లో తోడుగా
కన్నీరులో నీరుగా
పెద్దల మాటల్ని జవదాటని
నా తమ్ముడా !
ఎల్లవేళలా తోడునీడగా
నీ వెంటే నే ఉంటా ! మీ అక్క !!

ఎం. భవ్యశ్రీ

అమ్మమ్మ

అమ్మలా లాలించి అమ్మను మరిపించే అమ్మమ్మ
మా అమ్మమ్మంటే నాకెంతో ఇష్టం.
తనతో గడిపిన సమయం క్షణాల్లో ముగుస్తుంది.
తను లేని సమయం యుగంలా గడుస్తుంది.
జీవితమంతా తోడు లేకున్నా.
జ్ఞాపకాలు ప్రేమ నా వెంటే ఉంటాయి.

పి. అభిజ్ఞ

స్నేహం

బంధాలలో విడదీయలేని బంధం స్నేహం
పంచభూతాలున్నంతవరకు నిలిచేది స్నేహం.
ఇంద్రధనస్సులా ప్రకాశించేది స్నేహం
చిగురాకులా వికసించేది స్నేహం
ఒక ఆత్మ రెండు శరీరాల కలయిక స్నేహం.

ప్రవళిక

తెలుగెత్తి జైకొట్టు

తెలుగు నేలపైన తిరుగాడు నపుడు
తెలుగు మాట నోట పలికినపుడు
తెలుగు వారి కధలు తలపోసినపుడు
పొంగి పోదు గర్వమున నేను.

జె. రమ్య

మిత్రమా!

అందమైన ఆ క్షణాలు - అందుకోలేని దూరాలుగా
మనం ఆడిన ఆటలు - మర్చిపోలేని జ్ఞాపకాలుగా
నిజం చెబుతున్న మిత్రమా - నా మనస్సాక్షిగా
ఎప్పటికీ గుర్తుంటావు - తీయని అనుభూతిగా.

నాజియా భాను

ప్రాముఖ్యం

ఉన్న ఊరికి చదువుల బడి ముఖ్యం
బడికి పిల్లలందరూ ముఖ్యం.
విజ్ఞాన మందించుటకు గురువులు ముఖ్యం
ఈనాటి యువతకు చైతన్యం ముఖ్యం
మనందరికి అణకువ ఎంతో ముఖ్యం
అన్నిటికంటే జగతికి శాంతి ఎంతో ముఖ్యం.

పి. శ్రీనిధి

అమ్మ

ఆత్మీయతకు ప్రతిరూపం అమ్మ
అనురాగానికి ప్రతినిలయం అమ్మ
మమకారానికి మరో రూపం అమ్మ
తన సర్వస్వాన్ని త్యాగం చేసేది అమ్మ
చెడు సహవాసాలకు అడ్డుగోడ అమ్మ
బ్రహ్మకన్నా గొప్పనైనది అమ్మ
అలాంటి మాతృమూర్తికే నా సర్వస్వం అంకితం..

ఇ.యశస్విని

సంతోషం

బిడ్డకు జన్మనిచ్చే సమయంలో తల్లికి సంతోషం
చేసే పనిని కర్తవ్యంగా పూర్తి చేస్తే మనకు సంతోషం
ఇతరులకు ఉపకారం చేసే క్రియలో కలిగేది సంతోషం
అధిక పంట చేతికొచ్చిన కర్షకుని వదనంలో సంతోషం
మిత్రులతో గడిపే ప్రతిక్షణం నాకు సంతోషం.
పిల్లల భవిత్యం విజ్ఞానమయమైతే తల్లిదండ్రికి సంతోషం
విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయులకు సంతోషం
ఎప్పుడూ...
నా స్నేహితుల జీవితంలో చూడాలనుకునేది సంతోషం.

సిహెచ్. శ్వేత

నా స్నేహం

ఎండిన ఆకు రాలిపోతుంది.
పూచిన పువ్వ వాడిపోతుంది
వసంతం అవగానే కోయిల గొంతు మూగ బోతుంది
కాని మనం విడిపోతున్నామంటే
నా గుండె ఆగిపోతుంది.
మన స్నేహం చిరకాలం నిలచిపోతుంది.

హర్షిత

ప్రతిజ్ఞ

కనకదుర్గాదేవి వెలసిన ఈ వికాసంలో
విజయ కేతనాలు ఎగరవేస్తూ
మహేంద్రుల ప్రస్థానంలో రాజులుగా
మాధురిమ ముచ్చట్లతో శక్తిదాసుడు
అంబదాసుడు వడ్డించిన అరవిందును ఆరగిస్తూ
రమణీయమైన పాటల మాటలను వింటూ
అనంతమైన లోకాలలో ప్రవీణ్యతను సాధిస్తూ
నౌషిని నీడలో ఎన్నో విజయకేతనాలను
ఎగురవేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ....

నందిని

గురువు

పుట్టుక తోనే పొందేది అమ్మ ప్రేమ.
తదుపరి పొందేది నాన్న ప్రేమ.
ఆ తరువాత పొందేది గురువు ప్రేమ.
గుణగణాలనిచ్చేది గురువు
ప్రగతి పథాన్ని చూపేది గురువు
జ్ఞాన ఖని నిచ్చేది గురువు
గురువుల నెలవు దేవాలయం.

సిహెచ్. సాయికృష్ణ

నాన్న

జీవితాన్ని ప్రసాదించింది నాన్న
నాకు జన్మనిచ్చింది అమ్మ
జ్ఞానాన్ని పంచుతాడు గురువు
సంస్కారాన్ని ఇచ్చేవారు నాన్న
తప్పటడుగులు సరిదిద్దేది అమ్మ
విజ్ఞానాభివృద్ధికి కారణం గురువు
నే చేరిన గమ్యాలను చూసి సంతోషించేవారు నాన్న.
నీ చెలిమి స్నేహం కంటే గొప్పది నాన్న
నే గమ్యం చేరకుండానే దూరమైన నాన్న
నీ ఒడిలో నా తల దాల్చాలని ఉంది నాన్న
నా నుండి దూరంగా వెళ్ళిన నాన్న
నిను మరవను ఈ జన్మకడ వరకు.

గాయత్రి

జీవితం

రెపరెప లాడే జీవితం
విద్యవల్ల నీ జీవితం పెరుగుతుంది
జీవించడానికి కావాలి గాలి
జీవితం అంటే పరుగు పందెం
జీవించడం అంటేనే ఓ పోరాటం.

బి. సాయికుమార్

నావారు

నవమాసాలు మోసి నన్ను కన్నది అమ్మ.
తప్పటడుగులు వేయకుండా
సరైన మార్గాల్లో నడిపింది నాన్న
జ్ఞానాన్ని ఇచ్చి ఒక మార్గాన్ని
ఇచ్చారు గురువులు
సంతోషం వచ్చినా బాధ కలిగినా మనతో
ఎల్లప్పుడు కలిసి ఉండేవారు స్నేహితులు.

జి. శ్రీఖర్ రెడ్డి

అమ్మ ప్రేమ

పుట్టుకతోనే పొందేది అమ్మ ప్రేమ,
అంగట్లో దొరకనిది అమ్మ ప్రేమ,
సత్ప్రవర్తన సూచిస్తుంది అమ్మ ప్రేమ,
ఆయుస్సు పెంచుతుంది అమ్మ ప్రేమ,
ఎన్ని జన్మలెత్తినా వెలకట్టలేనిది అమ్మ ప్రేమ,
ఆ ప్రేమ పొందాలంటే చాలదు ఈ జన్మ.
అమ్మ లేని ఈ జన్మ నాకొద్దు ఓ ! బ్రహ్మ.
ఈ సృష్టికర్త ఒక బ్రహ్మ, అతనిని సృష్టించింది.
'ఒక అమ్మ'

ఎ. అరవింద్ సాయి

చదువు

మేఘము లేనిది నీరు లేదు
నీరు లేనిది సముద్రం లేదు
సముద్రం లేనిది జీవకోటి లేదు
జీవకోటి లేకపోతే సూర్యచంద్రులు లేరు.
ఆ సూర్యచంద్రుల వెలుతురు నా చదువు.
చదువు లేనిది నీ జీవితం లేదు.

పి. రాజశేఖర్ రెడ్డి

స్నేహం

అందమైన మన స్నేహం
ఆరిపోని ఒక హోమం
మరువలేని మన స్నేహం
ఆపదలో చేస్తుంది సాయం
కడదాక ఉండే నీ స్నేహం
ఇస్తుంది నాకు సంతోషం
అస్తమించని మన స్నేహం
కలకాలం ఉంటుంది శాశ్వతం
స్నేహం అనే ఈ లోకం
ఇస్తుంది మరో అందమైన ప్రపంచం.

శ్రవణ్ కుమార్

నా పుట్టుక

నేను ....
మొదట వెళ్ళిన బడి - అంగన్ వాడి
మొదట పట్టిన కలం - బల్పం
మొదట తాగిన పాలు - అమ్మపాలు
మొదట నవ్విన రోజు - నా పుట్టిన రోజు
మొదట తిన్న అన్నం - పెరుగన్నం
మొదట నేర్చిన మాల - వర్ణమాల.

కె. సాయికృష్ణ

డాన్స్

డాన్స్ కోసమే నా యొక్క జన్మ
అది నాకు దక్కకుండా పోతే అది నా కర్మ
డాన్స్ చేయలేకుంటే వృధా ఈ జన్మ
కాళ్ళు, చేతులు ఎందుకు ఇచ్చావు ఓ బ్రహ్మ.

పి. సాయి తేజ

స్నేహం

భూమిపై బలమైనది స్నేహం
కొంతకాలం ఉంటుంది ప్రేమ
చిరకాలం ఉంటుంది స్నేహం.

ఎం. నిఖిల్

పరీక్ష

తప్పాను నేను పరీక్ష
పడుతుంది నాకు శిక్ష
దిక్కునాకు ఇక రిక్షా
ఇంకెంత కాలం నాకీ జీవిత పరీక్ష

ఎ. సాయికుమార్

కారణం

జననానికి కారణం తల్లి
నడవడికి కారణం తండ్రి
జ్ఞానానికి కారణం గురువు
ఎదుగుదలకు కారణం స్నేహం.

యస్. శరత్ కుమార్

అమ్మ

మానవ జన్మకు మూలం అమ్మ
దైవానికి దైవం అమ్మ
ప్రేమకు మరో రూపం అమ్మ
జననం తర్వాత వచ్చే తొలి పదం అమ్మ.

బి. కనకాగౌడ్

అక్క

ప్రతీ క్షణం నాతో ఉంటు
నా మంచి చెడులను సరితూస్తుంది.
నా సుఖ దుఃఖాలను పంచుకుంటుంది.
నన్ను మంచి దారిలో నడిపిస్తుంది.
నా శ్రేయోభిలాషి, నా స్నేహం,
నా స్ఫూర్తి, నా నీడ .... అక్క

జి. షిఫాలి

తోడు

అమ్మ ....
నీవు నాకు జీవితాన్ని ఇచ్చావు
నిన్ను వదిలి నేను లేను
నాన్న .....
తప్పటడుగును మెప్పటడుగులుగా మార్చావు
ప్రగతి పథాన్ని చూపెట్టావు
ఈ జన్మలో నీ తోడు నాకుండాలి.

ఎల్. రవి

స్నేహం

చదువుకునే వరకే మన జీవితం అమ్మానాన్నలతో
జీవితకాలం మనం ఉండేది స్నేహితులతో
గమ్యం, లక్ష్యం అన్నీ మన మిత్రులతో
తోడు, నీడ అన్నీ మన నేస్తంతో
స్నేహం లేని జీవితం వ్యర్థం.

వై. సాయికుమార్

స్నేహం

ముచ్చటగా మూడు నాకవసరం.
సూర్యుడు, చంద్రుడు, స్నేహితుడు
సూర్యుడు ఉదయం కోసం
చంద్రుడు రాత్రి కోసం
స్నేహితుడు జీవితం కోసం.

పి. ప్రణవాదిత్య

స్నేహం

నీరు లేనిది ప్రాణి ఉండదు.
సూర్యుడు లేనిది వెలుగు ఉండదు.
ఆకాశం లేనిది భూమి ఉండదు
గాలి లేనిది జీవకోటి ఉండదు
అలాగే స్నేహం లేని మనిషి ఉండడు.

పి. మనీష్ కుమార్

తల్లి

మనకు జన్మనిస్తుంది తల్లి
చూడాలి దైవంగా తల్లిని
పుట్టగానే పిలిచేది తల్లిని
సుఖం పొందుతాము నిద్రిస్తూ తల్లిఒడిని
మాట నేర్పి దారి చూపెడ్తుంది తల్లి.
రుణపడాలి చివరివరకు తల్లికి.

బి. నితిన్ చంద్ర

అమ్మ

అమ్మంటే తెలపడానికి భాష చాలడం లేదు.
కాని చెప్పాలన్న ఆశ ఆగడం లేదు.
నా ప్రాణం ఆగు వరకు
'అమ్మ'ను మాట మరువను
నాకు మరో జన్మంటూ ఉంటే
నీకు అమ్మగా పుట్టాలని ఉంది.

ఎం.ఎస్. దిగ్విజయ్

గురువు

ఇస్తారు జీవితాన్ని అమ్మా నాన్న
చూపెడతారు సరైన మార్గం జీవితానికి గురువు
గురువు లేని జీవితం నూనె లేని దీపం.

ముజాయిద్

రైతు

రైతే మనకు జీవనాధారం
రైతు లేనిది మనకు బ్రతుకే లేదు
రైతు మనకు ధాన్యాన్నిస్తాడు.
ధాన్యంలో విత్తనాలుంటాయి
విత్తనం లేనిది చెట్టే ఉండదు
చెట్టు లేనిది గాలి ఉండదు
గాలి లేనిదే జీవం ఉండదు

పవన్ సాయి

జీవితం

భూమి లేనిది ప్రాణి కోటి లేదు
సూర్య చంద్రులు లేనిది వెలుగు లేదు
అమ్మానాన్నలు లేనిది జన్మ లేదు
ఉపాధ్యాయులు లేనిది చదువు లేదు.
స్నేహితుడు లేనిది జీవితమే లేదు.

కె. భరత్

చదువు

బాల్యంలో తోడు అమ్మ
పెరుగుతూనే తోడు నాన్న
జ్ఞానాభివృద్ధిలో గురువు
జీవితమంతా తోడు చదువు.

కె. హర్షవర్ధన్

ఉపాధ్యాయుడు

ఒక మానవ మృగాన్ని మనిషిని చేస్తాడు ఉపాధ్యాయుడు
మనకు సంస్కారాన్ని నేర్పిస్తాడు ఉపాధ్యాయుడు
పెడచెవిన పెడితే దండిస్తాడు ఉపాధ్యాయుడు.
అపూర్వ జ్ఞానాన్ని మనకిస్తాడు ఉపాధ్యాయుడు
సరైన మార్గాన్ని మనకు చూపిస్తాడు ఉపాధ్యాయుడు
తండ్రి కన్న మిన్నగా నిలుస్తాడు ఉపాధ్యాయుడు.

కె. దిలీప్

సుఖసంతోషం

అమ్మ లాలిస్తుంది.
నాన్న ఆదుకుంటాడు
ఆప్తులు ఆనందపరుస్తారు
గురువు జ్ఞాననిధిని నింపుతారు.
ఆ నలుగురుతో కలుగుతాయి సుఖసంతోషాలు.

ఎం. శ్రావణి

జీవితం

కష్టసుఖాలతో గడిచేది జీవితం
ప్రేమ ద్వేషాలతో నడిచేది జీవితం
తృప్తి అసంతృప్తితో సాగేది జీవితం
చేద్దాం అనే మాటలో గడుస్తుంది జీవితం
రంగులమయంగా మార్చుకోవాలి మన జీవితాన్ని

బి. అఖిల్ రెడ్డి

ఆచార్య దేవోభవ

ప్రణవాంజలితో....
పసిడి ప్రాయాన జ్ఞానవిత్తము నాటు గురువు
ఓనమాలతో అనంత జ్ఞానాన్నిచ్చే కల్పవృక్షం గురువు
మహోన్నత శిఖరాలకు చేర్చి హర్షించే గురువు
ఓర్పు సహనాలతో భరించే తల్లిలా గురువు
తప్పటడుగులను సరిదిద్దే తండ్రిలా గురువు
వెనుకంజ వేస్తే వెన్నుతట్టి ప్రోత్సహించే స్నేహం గురువు
మంచి చెడ్డ నేర్పే బంధువుల గురువు
శిలను శిల్పంగా మార్చే శిల్పి గురువు
నా పూర్వజన్మ సుకృతం ఈ గురువు
జీవితంలో వెలుగు నింపే నా గురువు
అందరి పాదాలకు ప్రణవాంజలులతో....

ఎం. సుచిత్ర

కుటుంబం

అమ్మ ....
నవ మాసాలు మోస్తుంది.
పురిటి నొప్పులతో సొమ్మసిల్లుతుంది.
అందమైన ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది
కొత్త కొత్త అనుబంధాలను చూపిస్తుంది.
నాన్న.....
ముద్దు ముద్దు మాటలు నేర్పుతాడు
మంచి మార్గాన్ని ఎన్నుకొమ్మని ప్రబోధిస్తాడు
ఎల్లవేళలా మన ఆనందాన్ని కోరుకుంటాడు.
అన్నయ్య ...
ప్రేమతో కూడి స్నేహం నీది
శ్రేయస్సు కోరే అభిమానం నీది
విజయకేతనంతో తోడుండేది నీవు
ప్రగతిబాటలో ప్రోత్సాహం నీవు
గురువు......
నీళ్ళపై నీటి బుడగ ఆడుతుంది
బుడగలా జీవితంలో ఆడాలంటాడు గురువు
జ్ఞాన ప్రబోధం ధ్యేయంగా గురువు.

యస్. కిరణ్మయి

చెట్టు

మనకు నీడ నిచ్చేది చెట్టు
మన జీవనమంతా ఈ చెట్టుతో
ప్రాణాలను రక్షిస్తుంది చెట్టు
పూలు పండ్లనిస్తాయి చెట్లు
కాలుష్య నివారణ ఈ చెట్టు
అమ్మ నాన్న స్నేహం చెట్టు

జి. సాయి ప్రణయ్

లిరిక్స్

పాటకి ప్రాణం పోసేది లిరిక్స్
అందుకే తాగుతున్నాను రోజు హార్లిక్స్
అయినా పెరగడం లేదు ఫిసిక్
అందుకే హార్లిక్స్ వద్దని తాగుతున్నాను టానిక్స్

టి. రోహిత్

అమ్మ ప్రేమ

సముద్రం నీరు ఉప్పన
మంచినీరు కమ్మన
దాహం తీర్చలేదు సముద్రం నీరు
దప్పిక తీర్చుతుంది మంచినీరు
దప్పిక తీర్చే ప్రేమ అమ్మ ప్రేమ.

కె. ప్రణయ్

అమ్మఒడి

అమ్మ ఒడి తొలి బడి
తను నేర్పుతుంది మనకు చక్కని నడవడి
అమ్మ హృదయం ఒక పవిత్రమైన గుడి
అందుకే మనం ఉండాలి తనకు ఋణపడి

వి. రవళి

అమ్మ

కష్టాల కోర్చింది అమ్మ
వెలుగును చూపింది అమ్మ
ఋణపడాలి నిరంతరం అమ్మకు
డబ్బు నగలు వద్దు అమ్మకు
నా సంతోషమే కావాలి అమ్మకు
నా ఎదుగుదలనే కావాలి అమ్మకు.

కె. విశ్వనాథ్

పాఠశాల

మనోహర వాతావరణం నా పాఠశాల
సంతోష జీవితం నా పాఠశాల
ప్రకృతి అందాలలో నా పాఠశాల
గ్రంథాలయ ల్యాబ్లతో నా పాఠశాల.

పి. రోనాక్

అమ్మా నాన్న

నడక నేర్పుతుంది అమ్మ
దారి చూపుతాడు నాన్న
ప్రేమకు తొలిమెట్టు అమ్మ
అప్యాయతకు తొలి అడుగు నాన్న.

సిహెచ్. మణిదీప్

అమ్మా నాన్న

నాకిష్టం అమ్మా నాన్నంటే
వింటాను చెప్పినట్టు అమ్మానాన్నల మాట
నేనంటే ఎంతో ప్రేమ అమ్మానాన్నలకు
అడిగింది ఇస్తారు వెంటనే అమ్మానాన్నలు.

ఫహాద్ షేక్

అమ్మ

రెండక్షరాల మాట అమ్మ
కంటికి రెప్పలా కాపాడేది అమ్మ
సుఖ దుఃఖాలలో భాగం అమ్మ
ప్రేమానురాగాలకు చిరునామ అమ్మ
అమ్మ లేని జీవం విలువ లేని శూన్యం
అంకితం ఈ కవిత మా అమ్మకు

ఎన్. శివకృష్ణా రెడ్డి

అమ్మ ప్రేమ

ఆకాశమే కాగితంలా మారినా
సముద్రమే సిరిగా మారినా
నక్షత్రాలు పువ్వుల్లా మారినా
అమ్మ ప్రేమ సరిచూపలేవు తపించినా.

ఎ. వంశీ శివ

పక్షినైతే

స్వేచ్ఛగా ఎగురవచ్చు పక్షినైతే
కమ్మగా పండ్లు తినవచ్చు పక్షినైతే
నదుల నీరు త్రాగవచ్చు పక్షినైతే
కొండ కోనలు తిరగవచ్చు పక్షినైతే
దేవుడు రెక్కలిచ్చాడేందుకు పక్షులకు
ఆనందమయ జీవితం పక్షులది.

పి. శబరీష్

బడి

ఎక్కడో పుట్టి పెరిగాము
ఈ బడిగుడిలో కలిసాము
ఆటపాటలన్నీ నేర్చుకుంటాము
జీవిత నిర్మాణము ఇక్కడే ప్రారంభము.

రిజ్వాన్

మొదటి మాట

శిశువు మొదటి మాట అమ్మ
దేవతలచే మొక్కబడేది అమ్మ
మధురమైన మాట పదం అమ్మ
ఎంత చేసిన తక్కువ అమ్మకు.

డి. భరత్

అమ్మ

అపురూపంగా జన్మనిచ్చిన అమ్మ
పెరుగుతుంటే సంతోషించిన అమ్మ
నన్ను మధ్యలోనే వదిలివెళ్ళిన అమ్మ
ఎదుగుదలలో అండ నాకెవ్వరు అమ్మ
ఎప్పుడొస్తావని ఎదురుచూడాలి అమ్మ
నా బ్రతుకికి శూన్యమయమేనా అమ్మ.

రాకేష్

తెలుగు భాష

దేశ భాషలందు తెలుగు లెస్స
నాకెంతో గౌరవం భాష తెలుగంటే
అమ్మ చేతి గోరుముద్ద తెలుగు
కమ్మని తియ్యని పదార్థం తెలుగు
వ్యాపించాలి ప్రపంచ నలుమూలల తెలుగుభాష,

ఆర్. సాయి భరద్వాజ శర్మ

అమ్మ

జన్మ నిచ్చిన దేవత అమ్మ
నడక నేర్పి నడిపించేది అమ్మ
గాయపడితే వచ్చే మాట అమ్మ
దైవంతో సమానం మా అమ్మ.

ఎం.జి. రోహిత్, ఎన్. కృష్ణ

స్నేహం

అమ్మలాగా లాలించింది.
నాన్నలాగా పాలించింది
తప్పటడుగుల్లో చేయిపట్టుకు నడిపించింది
ఆరుతున్న దీపానికి చేతులు చాచి కాపాడింది.
చీకటి మబ్బుల్లో నవ్వుల హరివిల్లు విరజిమ్మింది.
నా సంతోషాన్ని తన బాధల్లో దిగమింగింది
నా ఊపిరి తన ఊపిరిగా చేసుకుంది.
ఈ బంధం విడిపోనిది
తన కోసం వెయ్యి ఏళ్ళైనా ఎదిరి చూస్తాను.

పరిణిత

డబ్బు

డబ్బు డబ్బు డబ్బు
అదొక కాగితం ముక్క
వుంది దానికి అంత విలువ
మన దినచర్యలో సగ భాగం
కడపు నిండడానికి కావాలి ఆహారం
ఇస్తుంది ఆహారం ఈ భూమి
భూమికి లేని విలువ కాగితానికెందుకు!

జి. అభిషేక్

అన్నయ్య

బ్రతుకు బండికి చక్రం అన్నయ్య
గమ్యమార్గంలో ఆటంకాలను అడ్డు తొలగిస్తాడు.
భయంలో ధైర్యాన్ని నింపుతాడు అన్నయ్య
తప్పులను సరిదిద్దే వాడు నా అన్నయ్య
ఆపదలో పూర్తి రక్షణ అన్నయ్య

ఎస్. అమూల్య

అన్నయ్య

ఆటల్లో ఆడి పోట్లాటలో పోటీపడి
ప్రేమగా వుండేది అన్నయ్య
కొత్త పరిచయాలను చూపెడ్తూ
కొత్తదనం అన్నయ్య
పనిలో చదువులో నాతోడు అన్నయ్య
బయటి ప్రపంచం పరిచయం చేస్తూ అన్నయ్య
అమ్మ, నాన్నలో సగం మా అన్నయ్య

వి. వినీత్ రావు

స్నేహం

జీవితంలో సగభాగం స్నేహం
మనిషి మనుగడకు తోడు స్నేహం
చక్కని అనుబంధం స్నేహంతో

ఎం. రితేష్

మిత్రమా

మాటకు ప్రాణం చాతుర్యం
పాటకు ప్రాణం మాధుర్యం
జీవితానికి ప్రాణం స్నేహం
జీవితం అనే తోటలో
అక్షరం అనే మొక్క నాటి
అనురాగం అనే నీరు పోస్తే
స్నేహం అనే పువ్వు పూస్తుంది.
కోకిల కూయడం మరచినా
గాలి వీచడం మరచినా
పక్షి ఎగరడం మరచినా
నేను నిన్ను మరువను మిత్రమా!

పి. సాయి ప్రవశిక్ రెడ్డి

తెలుగు వెలుగు

అమ్మదనంలో కమ్మదనం తెలుగు
అమ్మ ప్రేమతో తిట్టే మాట తెలుగు
గురువు చూపే జ్ఞానబాట తెలుగు
తెలుగు నేలపై పుట్టినందుకు గర్విద్దాం
తెలుగు వెలుగులో జీవిద్దాం.

బి. అభినవ్

నామది

అమ్మా ! అంటూ నీ ఒడిలో
ఒదిగి పోవాలంటుంది
నామది నాన్నా! అంటూ చెలిమి భావంతో
పలకరించాలంటుంది నామది
దీదీ ! అంటూ మాటలాడాలంటుంది నామది
పరిపరి విధాలుగా తలుస్తున్న నా ఈ మది
మీ చెంతకు ఏ తరుణంలో చేరువౌతుందో మరి

వై.సుచిత్రా రెడ్డి

తల్లి

దేవుడు దేహాన్నిస్తే
తల్లి జన్మనిచ్చింది.
నవమాసాలు మోసిన దేవత
నమస్కరించాలి తల్లి పాదాలకు.

టి. కార్తీక్

తల్లిదండ్రులు

తల్లిదండ్రులంటే నాకిష్టం
ఏ మాటన్నా నా మంచి కోసమే
నే అడిగింది కాదనరు వారు
గౌరవ ప్రేమ ఆప్యాయతలతో ఋణపడుతాను.

ఎం. శ్రీఖర్

నేస్తం

రెక్కలతో ఎగరాలనుకున్న ఆకాశంలో
రెక్కల గుర్రముపై వెళ్ళాలనుకున్నా పగడపు దీవులకు కానీ
ఇవన్నీ చిన్నబోయాయి నీ రాకతో
నీ తోడుంటే చాలనుకుంటుంది నా మనసు నేస్తమా.

జి.హారిక

బడి

జ్ఞాపకాల వడి - పాఠాల పరవడి
పాఠశాల నెలవు గడి - గది గది ఓ గుడి
గుడిలో దేవుళ్ళు పంతుళ్ళు
తుళ్ళిపడిన గంతుళ్ళు
ఆటలాడి పాట పాడిన
పాఠం పదే పదే వల్లె వేసిన
ఒళ్ళు జల్లుమన్న పరీక్షల నిరీక్షణ
విద్యార్థుల భవిష్యత్తుకు
విద్యాబుద్ధుల పరిషత్తు
వికాసాల నిలయం - వికాస పాఠశాల నిలయం.

సౌమ్య మిత్ర

బ్రహ్మ

జగతికి మూలం బ్రహ్మ
లోకంలో దైవం ఒక్కటే
నా పుట్టుకకు కారణం ఇద్దరు
శివుని కన్నులు మూడు
వికాసానికి ఆయుధం వేదాలు నాలుగు
మానవ మనుగడ పంచభూతాలు
నాలుకకు రుచి ఆరు
నా తోడు నీడ స్నేహితులు అనేకం.

జి. అలేఖ్య,M.A., B.Ed.

అమ్మా నాన్న

అనురాగ మమకార కలబోత అమ్మ
అందమైన దేహానికి ప్రాణం బోసింది అమ్మ
జీవిత ప్రసాద దాత నాన్న
భరించేది అమ్మ భారాన్ని మోసేది నాన్న
మాట నేర్పింది అమ్మ మాట రానీయంది నాన్న
అమ్మలో 'అ' నాన్నలో 'న్న' లు 'అన్న'
తోడు నీడ నా ధైర్యం మా అన్న
ప్రతిజన్మ ఈ తోడునేకోరుకుంటా అన్న.

బి. సాయిచందన

చిన్నారులు

విరబూసిన కలువలు చిన్నారులు
చిరునవ్వుతో హృదయం దోచేవారు చిన్నారులు
భగవత్స్వరూపమను కొంటాము చిన్నారులను
కళ్ళాకపటం తెలియనివారు చిన్నారులు
జగతికి స్ఫూర్తి దాయకం చిన్నారులు.

ఎం. జోష్న

సృష్టి నిర్మాత

సృష్టిని నిర్మించిన వాడు దైవం
ఆ దైవానికి ప్రతిబింబం అమ్మ
నా జీవితానికి పట్టుకొమ్మ మా అమ్మ
నా జీవిత వెలుగు బాటలో కిరణం అమ్మ

కె. రాహుల్

అమ్మ

జగతికి మూలం అమ్మ
ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే
ఆపదలో పలికే మాట అమ్మ
నా మొదటి దైవం మా అమ్మ.

కె. సుమంత్ రెడ్డి

స్నేహం

ప్రతిక్షణం నా కళ్ళలో నిలిచే నీ రూపం.
బ్రతుకులో అడుగడుగునా నిలిచే నా స్నేహం
నా ఊపిరే నీవుగా ప్రాణమే నీదిగా
పది కాలాలపాటు ఉంటాను నీ స్నేహం సాక్షిగా.

పి. నీహారికా రెడ్డి

సూచన

ప్రతి మనిషికంటూ ఉండాలి ఒక ఆలోచన
ఇతరుల జీవితాలకు కావాలి అది ఒక నిర్వచన
ప్రతి మనిషి జీవితం ఒక సంచలనం.
ప్రతి ఒక్కరు గ్రహించాలి
వైఫల్య విజాయానికి ఒక నిచ్చెన
ప్రతి ఒక్కరి జీవితం సృష్టికర్త
అయిన ఆ బ్రహ్మ రచన
ఈ ఆలోచనను గ్రహించకుండుట
తనను తాను చేసుకున్న వంచన
ప్రతి మనిషి గమ్యానికి తన ఆలోచనే ఓ వంతెన
ఇదే నేను మీ అందరికీ ఇస్తున్న సూచన.

యస్. శశికుమార్ రెడ్డి

అన్న

నాన్న తరువాత నాన్న అన్న
నిత్యం నా రక్షణ అన్న
నా సంతోషమే తన సంతోషం అన్న
అమ్మానాన్నలకు మరొక రూపం అన్న
చెల్లిగా పుట్టిన నా జన్మ ధన్యం ఓ అన్న

బి. సమహిత

హాస్య కవిత

ప్రతిరోజూ నేనాడతాను క్రికెట్
ఒక రోజు పోయింది నా లాకెట్
అది తెలిసి మా నాన్న తీసాడు నా వికెట్
నా కన్నీళ్ళతో నిండింది ఓ బకెట్
తరువాత చూసుకున్నాను నా పాకెట్
అందులోనే ఉంది నా లాకెట్
అది తెలిసి మా నాన్న ఇచ్చాడు నాకో చాక్లెట్

కె. రాహుల్
యస్. శశికుమార్ రెడ్డి కె. సుమంత్ రెడ్డి

ఓ బ్రహ్మ

విశ్వాన్ని సృష్టించింది బ్రహ్మ
అమ్మే లేకుంటే లేడు బ్రహ్మ
జగతికి మూలకారణం అమ్మ
జీవితానికి అమ్మే పట్టుకొమ్మ జీ
వితాంతం ప్రేమ చూపేది అమ్మ
జీవితానికి ఒక అర్థాన్నిచ్చేది అమ్మ
కష్టాల్లో గుర్తుకొచ్చేది అమ్మ
అమ్మ లేని జీవితం వ్యర్థం, ఓ బ్రహ్మ.

కె. ప్రణీత్

నాన్న

మంచిని నేర్పాడు నాన్న
జీవిత భవనానికి పునాది నిర్మాణం నాన్న
గమ్యమార్గంలో అడ్డంగి తొలగించు నాన్న
చీకటి ప్రయాణానికి సూర్యుని వెలుగు నాన్న
ఇన్ని రకాల సహకరించి నాకు దూరమైన నాన్న.

ఎ. మనీష్ కుమార్

స్నేహం

చిన్న చిన్న చినుకులతో మొదలైన స్నేహం
వర్షంలా సాగి సెలయేరులా మారి
నదిలా ప్రవహించాలి.
ఎప్పటికి ఇంకిపోని సముద్రంలా
చిరకాలం మిగిలిపోవాలి.

పి. లయ రెడ్డి

విద్య

ఉపాధ్యాయుడు నా దేవుడు
విద్యాలయమే నా దేవాలయము
విద్యయే నా లక్ష్యము
విద్యలేని వాడు వింత పశువు.

కె. లింగేష్

విలువ

అనాథకు తెలుసు అమ్మ విలువ
దారిద్రానికి తెలుసు డబ్బు విలువ
మనసుకు తెలుసు ప్రేమ విలువ
ఒంటరి తనానికి తెలుసు స్నేహం విలువ

ఎం. సాయిచైతన్య

అమ్మ

కనిపించే దైవం అమ్మ
నడిపించే దీపం అమ్మ
కరుణించే తీపి వరమే అమ్మ
మన జీవిత మార్గదర్శి అమ్మ
ప్రేమను మమకారంగా పంచునది అమ్మ.
మనలో తన ప్రాణాన్ని చూసుకొని పెంచుతుంది.
నేను ...
అమ్మ యొక్క ప్రపంచాన్ని
నాన్న కూతురిని

శారద. వి

అమ్మ

అమ్మ ప్రేమ తియ్యనిది
అమ్మ మనసు మరువనిది
అమ్మ అనురాగం ఎనలేనిది
అమ్మ మమకారం మరువరానిది

పి. అనిరుద్

మహేశ్వర కొండలు

మేఘాల వర్షపు నీరు నీహారిక,
సూర్య రేష్మ రశ్మికి కరిగిన నీరు ప్రవహించే ఓ సరిత (నది)
నది ఒడ్డున రోజామొక్కలు
        చందన చెట్ల నుండి సువాసన
పావనిలో ఆహ్లాదమైన మనస్సు
వినసొంపైన శ్రావ్య రవళి ఆ నది
శృతి లయలుగా గాయిత్రి శారదా వైష్ణవి మాతలు
సుచిత్రమైన తేజస్సుతో దర్శనమిస్తారు.
సాయినాథుని సాత్విక సహానంతో
రుచిత్వం శ్వేతం సౌమ్యం ఆ పూలు
నవ్యాభరిత పరిణిత సంయుక్త ప్రీతి ప్రవళికతో
స్ఫూర్తి స్పందన అలేఖ్యంతో
        హైందవ మతాన్ని చాటుతుంది
యశస్సు ఋషుల శరణ్య ప్రత్యూషలు
అమితానందంలో అమూల్యమైన
        అభిజ్ఞానాలు వెల్లడిస్తున్నారు.

సరిత

స్నేహం

మనసంతా స్నేహం
ఎదురుగా ఉన్నది స్నేహం
ప్రాణంలో ప్రాణం స్నేహం.
తోడుగా నిలిచింది స్నేహం

జి. వైష్ణవి

విద్య

నింగికందం వెన్నెల
నేలకందం ప్రకృతి
చెట్లకందం పూలు
కోవెలకందం దైవం
నాకందం నా విద్య

చంద్రశేఖర్

అందం

చందమామ ఆకాశానికి అందం
వెన్నెలమ్మ వన్నెలకు అందం
జాబిలమ్మ జాజిపూలకు అందం

రోషిని

అమ్మ

అపురూపం అమ్మ ప్రేమ
కమనీయం కమ్మని ప్రేమ
శోచనీయం స్వర మాధుర్యం
వెచ్చదనం ఒడి తియ్యదనం

రాజేష్

స్నేహం

మొదలైంది బడిలో స్నేహం
కొనసాగింది బడిలో స్నేహం
విడిపోనంటుంది బడిలో స్నేహం

ప్రత్యూష

నేస్తం

విడువనంటున్న నేస్తం
పయనమంటున్న నేస్తం
ప్రవాహామంటున్న నేస్తం
సాగించుదామా నేస్తం.

నేహా

సంపాదకురాలు : శ్రీమతి చక్రహరి రమణ



జననం : 08 ఏప్రిల్ 1970

స్వగ్రామం : సిద్దిపేట

తల్లిదండ్రులు : భారతి,శంకర్ రాజు

భర్త : యాదగిరి రాజు

సంతానం : భగీరత రాజు,సాయి నటరాజు

చదువు : M.A-Telugu,TS-SET,TPT

విద్యాభ్యాసం :

ప్రాథమిక విద్యా ప్రభుత్వ బాలికల పాఠశాల,సిరిసిల్ల.

ఎస్సెస్సీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,తంగళ్ళపల్లి.

ఇంటర్మీడియట్ ఉస్మానియా విశ్వవిద్యాలయం.

డిగ్రీ ఉస్మానియా విశ్వవిద్యాలయం.

టి.పి.టి. ఏకశిలా కళాశాల,జనగామ.

పిజి ఉస్మానియా విశ్వవిద్యాలయం.

వృత్తి :అధ్యాపకులు-ఎం.ఏ.తెలుగు

ప్రవృత్తి : కవితా రచన,సంగీతం

ISBN No.

9 788195 414703